నవంబర్ 25, 2002

భారతీయ రిజర్వ్ బ్యాంకు
విదేశీ మారక నియంత్రణ శాఖ
కేంద్ర కార్యాలయం
ముంబాయి 400 001

ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ నం. 54
విదేశీ మారకంలో అధికృత డీలర్‌లందరికీ

మహాశయా,

**వివిధ రకాల (మిస్‌లేనియస్)**
**ప్రయోజనాలకు విదేశీ మారకం రెమిటెన్స్**

తదుపరి ఆదేశాలు జారీ అయ్యే వరకు సర్క్యులర్‌లోని అనుబంధం V లో పేర్కొన్న విషయాలకు సంబంధించి విదేశీ మారక నియంత్రణ మాన్యువల్ (1993 సంపుటం) లోని నిబంధనలలోని సూచనలను అనుసరించమని సలహా ఇస్తు జారీ చేసిన మే 16, 2000 నాటి ఎడి (ఎమ్ఎ సీరిస్) సర్క్యులర్ నం. 11 లో పేరాగ్రాఫ్ 3 ని గమనించమని అధికృత డీలర్‌లను కోరడమైంది.

2. ఈ సర్క్యులర్ అనుబంధంలో సూచించిన విధంగా అధికృత డీలర్‌లు, వివిధ రకాల (మిస్‌లేనియస్) ప్రయోజనాల కోసం విదేశీ మారకం రెమిటెన్స్‌కు అనుమతించవచ్చు. ఈ అనుబంధంలోని ఆదేశాల వల్ల విదేశీ మారక నియంత్రణ మాన్యువల్ (1993 సంపుటం)లో అధ్యాయం 8 లోని భాగం బి, సి ల లోని సూచనలు రద్దవుతాయి అని ఈ విషయాన్ని సమీక్షించడమైంది.

3. ఈ సర్క్యులర్ లోని అంశాలను అధికృత డీలర్‌లు, తమ సంబంధిత వినియోగదారుల దృష్టికి తీసుకు వెళ్లాలి.

4. ఈ సర్క్యులర్‌లోని ఆదేశాలను విదేశీ మారకం నిర్వహణ చట్టం, 1999 (1999లోని 42వ చట్టం) లోని సెక్షన్ 10(4), సెక్షన్ 11(1) పరిధిలో జారీ చేయడమైంది.

మీ విధేయులు

(గ్రేస్ కోషీ)

చీఫ్ జనరల్ మేనేజర్

---

అనుబంధం

(ఎపి (డిఐఆర్ సీరిస్) సర్క్యులర్ సం.54

తేది: నవంబర్ 25, 2002)

**వివిధ రకాల (మిస్‌లేనియస్) ప్రయోజనాల కింద కొన్ని కరెంట్ ఖాతా లావాదేవీల రెమిటెన్స్‌కు సంబంధించిన వివరణ**

**1. భారతీయ ప్రయాణికులకు యూరో రైల్ మొదలైన, పాస్‌లు/టికెట్లు, సముద్రాంతర హోటల్ రిజర్వేషన్‌లు మొదలైన వాటి వ్యయం కోసం రెమిటెన్స్‌లు.**

రిజర్వు బ్యాంకు నుంచి ముందుగా ఏవిధమైన అనుమతి లేకుండానే భారతదేశం వెలుపల రెయిల్/రోడ్డు/జల రవాణా ఛార్జీల వ్యయాన్ని కమీషన్‌ను మినహాయించి భారతదేశంలో ఏజెంట్లకు రెమిట్ చేయడానికి టూర్ నిర్వాహకులను అధికృత డీలర్‌లు అనుమతించవచ్చు. భారతదేశంలో పాస్‌ల/టికెట్ల అమ్మకానికి భారతీయ రూపాయలను గానీ, విదేశీ సందర్శన కోసం విడుదల చేసిన విదేశీ మారకాన్ని గానీ స్వీకరించవచ్చు. భారతీయ రూపాయలలో వసూలు చేసిన పాస్‌ల/టికెట్ల వ్యయాన్ని వ్యక్తిగత సందర్శన కోసం ప్రయాణికులకు గల విదేశీ మారకం హక్కు నుంచి సర్దుబాటు చేయనవసరం లేదు.

2. పొరుగు దేశాలను సందర్శిస్తున్న విదేశీ పర్యాటకులకు ఏకీకృత పర్యటన ఏర్పాటు ఖాతాకు సంబంధిన రెమిటెన్స్‌లు

అధికృత డీలర్ ద్వారా అడ్వాన్స్ చెల్లింపుల/ప్రతిపూర్తి మీద, భారతదేశంతో పాటు నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాలను కూడా సందర్శించే విదేశీ పర్యాటకులకు భారతదేశంలో ట్రావెల్ ఏజెంట్లు ఏర్పాటు చేసిన ఏకీకృత పర్యటనలకు సంబంధించి, అలాంటి ఏకీకృత పర్యటన ఏర్పాట్లకు గానీ భారతదేశంలో స్వీకరించిన, విదేశీ మారకంలో కొంత భాగాన్ని పొరుగు దేశాలలోని ట్రావెల్ ఏజెంట్లు, హోటల్ నిర్వాహకులు అందించే సేవలకు గాని, భారతదేశం నుంచి ఆదేశాలకు రెమిట్ చేయవలసి ఉంటుంది. పొరుగు దేశానికి రెమిట్ చేస్తున్న మొత్తం (పర్యటనకు సంబంధించి అప్పటికే చేసిన రెమిట్‌న్స్‌లతో సహా) భారతదేశానికి

వాస్తవంగా రెమిట్ చేసిన మొత్తానికి మించలేదనీ బెనిఫిసియరీ రెసిడెన్స్ దేశం పాకిస్థాన్ కాదనీ చూసుకొన్న మీదట మాత్రమే అలాంటి రెమిటెన్స్‌లను అధికృత డీలర్‌లు అనుమతించవచ్చు.

3. విదేశాల్లో దూరదర్శన్ మాధ్యమాల్లో ప్రకటనలు

ఎ) విదేశీ దూరదర్శన్‌ల ప్రకటనలకు సంబంధించిన రెమిటెన్స్‌ల విషయంలో అధికృత డీలర్‌లకు మే 3, 2000 నాటి ప్రభుత్వ ప్రకటన నం. జిఎస్ఆర్ 381(ఇ) కి చెందిన షెడ్యూల్ 111లో 213వ అంశంలోని నిబంధనలు మార్గదర్శకంగా ఉంటాయి. నిర్ణీత పరిమితులను సంతృప్తిపరచని దరఖాస్తులను అధీకృత డీలర్‌లు, పరిశీలన నిమిత్తం రిజర్వ్ బ్యాంకుకు పంపవచ్చు.

బి) భారతదేశం వెలుపల ముద్రణ మాధ్యమం, రేడియో మొదలైన వాటిలో లేదా ఇంటర్‌నెట్‌లో చేసిన ప్రకటన వ్యయానికి సంబంధించిన రెమిటెన్స్‌ను అధికృత డీలర్‌లు అనుమతించవచ్చు. ప్రభుత్వరంగ సంస్థ గనక ప్రకటన ఇచ్చినట్లయితే వారికి ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, మే 3, 2000 నాటి ప్రభుత్వ ప్రకటన సం. జిఎస్.ఆర్. 381(ఇ) కి చెందిన షెడ్యూల్ 11 లోని అంశం (2) మార్గదర్శకంగా ఉంటుంది.

4. సుముద్రాంతర టివి మాధ్యమ కంపెనీకి వసూలు చేసిన చందా చెల్లింపులు

రిజర్వు బ్యాంకు నుంచి పూర్వానుమతి లేకుండా భారతదేశంలో చందాదారుల నుంచి వసూలు చేసిన చందాను/సముద్రాంతర టివి ఛానెళ్లలో ప్రకటనలమ్మడానికి అర్హులయిన ప్రకటన కర్తల నుంచి వసూలు చేసిన ప్రకటన ఛార్జీలను రెమిట్ చేయడానికి కేబుల్ ఆపరేటర్‌లను లేదా సముద్రాంతర టివి మాధ్యమ కంపెనీలకు చెందిన భారతదేశంలో వసూలు ఏజెంట్లు లేదా అధికృత డీలర్‌లు అనుమతించవచ్చు.

5. భారతదేశంలో నిర్వహించవలసిన ప్రాజెక్టులకు విదేశీ కరెన్సీలో బిడ్‌లు

భారతదేశంలో విశ్వవ్యాప్తమైన (గ్లోబల్) బిడ్‌లను నిర్వహించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉన్న సందర్భంలో, భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తులను విదేశీ మారకంలో అప్పులు చేయడానికి విదేశీ మారకంలో చెల్లింపులు చేయడానికీ, స్వీకరించడానికీ అనుమతించడమైంది. అలాంటి సందర్భాలలో కాంటాక్ట్ పొందిన సంబంధిత నివాసి భారతీయ కంపెనీకి అధికృత డీలర్‌లు విదేశీ మారకాన్ని మారవచ్చు.

6. సముద్రాంతర టెలిఫోన్ కార్డుల అమ్మకం

ముందుగా చెల్లించిన (pre-paid) కార్డులు జారీ చేసే సముద్రాంతర సంస్థలకు చెందిన భారతదేశంలోని ఏజెంట్లను, అలాంటి కార్డుల అమ్మకపు వసూళ్లను వారి నికర కమీషన్‌ను

టెలిఫోన్ కార్డులు జారీ చేసేవారికి రెమిట్ చేయడానికి అధికృత డీలర్‌లు అనుమతించవచ్చు. భారతీయ రూపాయలలో వసూలు చేసిన అలాంటి కార్డులు వ్యయాన్ని, ప్రయివేట్ సందర్శన నిమిత్తం విదేశీ మారకానికి సంబంధించి ప్రయాణికుల హక్కులో సర్దుబాటు చేయనవసరం లేదు.

7. విదేశీ మారకంలో చెల్లింపు మీద 100 శాతం ఇయు/ఇపిజెడ్ యూనిట్ మరో 100 శాతం ఇఒయు/ఇపిజెడ్ యూనిట్‌కు సరుకుల సరఫరా

విదేశీ మారక చెల్లింపుల మీద 100 శాతం ఇఒయు లనూ ఇపిజెడ్‌లో యూనిట్‌లనూ తాము తయారీచేసిన సరుకులను 100 శాతం ఇఒయు లకూ/ఇపిజెడ్ యూనిట్లకూ అమ్మడాన్ని అనుమతించడమైంది. అలాంటి లావాదేవీలకు చెల్లింపు చేయడానికి గాను కొనుగోలు చేస్తున్న యూనిట్లకు అధికృత డీలర్‌లు విదేశీ మారకాన్ని అమ్మవచ్చు.

గమనిక : సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కు/ఎస్‌టిపి/ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్కు (ఇహెచ్‌టిపి) లోని ఒక యూనిట్, విదేశీ మార్కెట్‌లో చెల్లింపు మీద మరో ఎస్‌టిపి/ఇహెచ్‌టిపి కి కంప్యూటర్ సెల్‌లు, హార్డ్‌వేర్ సరఫరాకు కూడా పై నిబంధనలు సందర్భోచితంగా వర్తిస్తాయి.

8. 100 శాతం ఎగుమతి ప్రాధాన్య యూనిట్లు (ఇఒయు లు)/ఎగుమతి ప్రాసెసింగ్ మండలాలు (ఇపిజెడ్ లు), ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ టెక్నాలజీ పార్కులు (ఇహెచ్‌టిపి లు), సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కుల (ఎస్‌టిపి లు) లోని యూనిట్లు విదేశీ మారకంగా చెల్లింపుల మీద దేశీయ టారిఫ్ ప్రాంతం (డిటిఎ) లోని యూనిట్లకు సరుకుల సరఫరా.

విదేశీ మారకంలో చెల్లింపు మీద డిటిఎ లోని కొనుగోలుదారులకు సరుకులు అమ్మడానికి ఇఒయు లను ఇపిజెడ్‌లు, ఇహెచ్‌టిపి లు, ఎస్‌టిపిల లోని యూనిట్లను సంబంధిత అధికారులు అనుమతించినట్లయితే, రిజర్వు బ్యాంకు నుంచి ముందు ఆమోదం తీసుకోకుండా డిటిఎ లో (యూటి సరుకులను) కొనుగోలు చేసేవారికి అధికృత డీలర్‌లు విదేశీ మారకాన్ని అమ్మవచ్చు.

9. రాయబార కార్యాలయ అనుబంధ విద్యా సంస్థలు - విదేశీ మారకంలో ఫీజుల చెల్లింపు

విదేశీ రాయబార కార్యాలయాల పాలనా నియంత్రణలో ఉన్న పాఠశాలలకు/విద్యా సంస్థలకు ఫీజులు చెల్లించడానికి అధికృత డీలర్‌లు, విదేశీ మారకాన్ని అమ్మవచ్చు.